12-01-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ, ఆత్మా సోదరునితో మాట్లాడండి, ఇటువంటి దృష్టిని పక్కా చేసుకున్నట్లయితే భూతాలు ప్రవేశించవు, ఎప్పుడైనా ఎవరిలోనైనా భూతాన్ని చూస్తే వారి నుండి పక్కకు తప్పుకోండి"

ప్రశ్న:- తండ్రికి చెందినవారిగా అయిన తర్వాత కూడా ఆస్తికులైన పిల్లలు మరియు నాస్తికులైన పిల్లలు ఉన్నారు, అది ఎలా?

జవాబు:- ఎవరైతే ఈశ్వరీయ నియమాలను పాటిస్తారో, దేహీ-అభిమానులుగా ఉండేందుకు పురుషార్థం చేస్తారో, వారు ఆస్తికులు మరియు ఎవరైతే ఈశ్వరీయ నియమాలకు విరుద్ధంగా భూతాలకు వశమై పరస్పరం కొట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారో, వారు నాస్తికులు. 2- ఆస్తికులైన పిల్లలు దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాలతో బుద్ధియోగాన్ని తెంచి పరస్పరం సోదరులుగా భావిస్తారు. నాస్తికులు దేహాభిమానంలో ఉంటారు.

ఓంశాంతి. మొట్టమొదట తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తున్నారు - ఓ పిల్లలూ, బుద్ధిలో సదా ఈ విషయాన్ని గుర్తుంచుకోండి - శివబాబా మా సుప్రీమ్ తండ్రి కూడా, సుప్రీమ్ టీచర్ కూడా మరియు సుప్రీమ్ సద్గురువు కూడా. మొట్టమొదట ఇది బుద్ధిలోకి తప్పకుండా రావాలి. తమ బుద్ధిలోకి వచ్చిందా, లేదా అని ప్రతి ఒక్కరూ స్వయం విషయాన్ని తెలుసుకోగలరు. ఒకవేళ బుద్ధిలో గుర్తుకొస్తే ఆస్తికులు, గుర్తుకు రాకపోతే నాస్తికులు. విద్యార్థి బుద్ధిలోకి - టీచర్ వచ్చారు అన్నది వెంటనే రావాలి. ఇంట్లో ఉన్నప్పుడు అది మర్చిపోతారు. మా సుప్రీమ్ బాబా వచ్చారు అని అంతటి నషాతో కష్టం మీద చాలా కొద్దిమంది భావిస్తారు. వారు టీచర్ కూడా మరియు తిరిగి తీసుకువెళ్ళే సద్గురువు కూడా. గుర్తుకురావడం ద్వారా సంతోషపు పాదరసము పైకెక్కుతుంది లేదంటే తమ దుఃఖమయమైన, బాధాకరమైన ప్రపంచము యొక్క ఛీ-ఛీ విషయాలలోనే, భిన్న-భిన్న ఆలోచనలలోనే కూర్చొని ఉంటారు. చాలావరకు పిల్లలను అడిగే రెండవ విషయమేమిటంటే - వినాశనానికి ఇంకా ఎంత సమయం ఉంది? మీరు చెప్పండి - ఇది అడగవలసిన విషయం కాదు, మొదట మాకు ఇది ఎవరైతే అర్థం చేయించారో వారి గురించి తెలుసుకోండి. మొదట తండ్రి పరిచయాన్ని ఇవ్వండి. ఇది అలవాటై ఉంటే అర్థం చేయిస్తారు లేకపోతే మర్చిపోతారు. స్వయాన్ని ఆత్మగా భావించండి, ఇతరులను కూడా ఆత్మిక దృష్టితో చూడండి అని తండ్రి ఎంతగా చెప్తూ ఉంటారు కానీ ఆ దృష్టి నిలవదు. రూపాయిలో ఒక అణా వంతు కూడా కష్టంగా నిలుస్తుంది. బుద్ధిలో అసలు నిలువనట్లుగానే ఉంటుంది. ఇలా తండ్రి శాపమునేమీ ఇవ్వడం లేదు. జ్ఞానం చాలా ఉన్నతమైనది అని అర్థం చేయిస్తున్నారు. రాజ్యస్థాపన జరుగుతుంది. నిరుపేదల నుండి రాజులుగా అవుతారు. రాజులుగా కొద్దిమందే అవుతారు. ఇకపోతే నిరుపేదలుగా నంబరువారు అవుతారు. లాస్ట్ నంబరు వారి బుద్ధిలో ఎప్పుడూ ఏ విషయమూ కూర్చోదు. కావున మొట్టమొదట ఎవరికైనా అర్థం చేయించేటప్పుడు -శివబాబాది 32 గుణాల చిత్రమునేదైతే తయారుచేయించారో దానిపై అర్థం చేయించాలి. అందులో కూడా సుప్రీమ్ ఫాదర్, సుప్రీమ్ టీచర్, సద్గురువు అని వ్రాయబడి ఉంది.

అర్థం చేయించేవారు సుప్రీమ్ తండ్రి అని మొట్టమొదట ఎప్పుడైతే నిశ్చయముంటుందో, అప్పుడిక సంశయాన్ని తీసుకురారు. తండ్రి తప్ప ఈ స్థాపనను ఇంకెవ్వరూ చేయలేరు. మీరు ఎప్పుడైతే ఈ స్థాపన జరుగుతోంది అని అర్థం చేయిస్తారో, అప్పుడు వీరికి అర్థం చేయించేవారు ఇంకెవరో ఉన్నారు అన్నది వారి బుద్ధిలోకి తప్పకుండా రావాలి. రాజ్యస్థాపన జరుగుతోంది అని మానవమాత్రులెవ్వరూ ఈ విధంగా అనలేరు. కావున మొట్టమొదట తండ్రిపై నిశ్చయాన్ని పక్కా చేయించాలి. మనకు పరమాత్మ అయిన తండ్రి చదివిస్తారు. ఇది మనుష్య మతమేమీ కాదు, ఇది ఈశ్వరీయ మతము. కొత్త ప్రపంచమైతే తప్పకుండా తండ్రి ద్వారానే స్థాపన అవుతుంది. పాత ప్రపంచ వినాశనము కూడా తండ్రి పనే. ఈ నిశ్చయం ఎప్పటివరకైతే ఉండదో, అప్పటివరకూ ఇది ఎలా జరుగుతుంది అని అడుగుతూనే ఉంటారు. అందుకే మొట్టమొదట శ్రీమతము యొక్క విషయాన్ని బుద్ధిలో కూర్చోబెట్టవలసి ఉంటుంది. అప్పుడే ఇంకా ముందు విషయాలను అర్థం చేసుకోగలుగుతారు. లేకపోతే మనుష్య మతము అని అనుకుంటారు. మనుష్యుల మతము ప్రతి ఒక్కరిదీ వేరుగా ఉంటుంది. మనుష్యుల మతము ఒకటేలా ఉండడం జరుగదు. ఈ సమయంలో మీకు మతమును ఇచ్చేవారు ఒక్కరే. వారి శ్రీమతంపై నియమం అనుసారంగా నడవడము, ఇది కూడా చాలా కష్టము. తండ్రి అంటారు, దేహీ-అభిమానులుగా అవ్వండి. నేను నా సోదరునితో మాట్లాడుతున్నాను అని భావించండి. అప్పుడు ఇక గొడవలు, కొట్లాటలు ఎప్పుడూ జరగవు. దేహాభిమానంలోకి వచ్చారంటే నాస్తికులు అని భావించండి.

దేహీ-అభిమానులుగా లేకపోతే వారు నాస్తికులైనట్లే. దేహీ-అభిమానులుగా అయినట్లయితే ఆస్తికులని భావించండి. దేహాభిమానము ఎంతో నష్టదాయకమైనది. కొద్దిగా కొట్లాడినా-గొడవపడినా వారిని నాస్తికులని భావించండి. తండ్రి గురించి తెలియనే తెలియదు. క్రోధము యొక్క భూతం ఉన్నట్లయితే వారు నాస్తికులైనట్లు. ఆ తండ్రి పిల్లలలో భూతాలు ఎక్కడి నుండి వచ్చాయి. వారు ఆస్తికులు కానట్లే, మాకు తండ్రిపై ప్రేమ ఉంది అని ఎంతగా అన్నా కానీ ఈశ్వరీయ నియమానికి విరుద్ధంగా మాట్లాడినట్లయితే వారిని రావణ సాంప్రదాయం వారిగా భావించాలి. వారు దేహాభిమానంలో ఉన్నట్లు. ఎవరిలోనైనా భూతాన్ని చూస్తే లేక దృష్టి చెడుగా ఉన్నట్లు చూస్తే పక్కకు తప్పుకోవాలి. భూతానికి ఎదురుగా నిలబడి ఉన్నట్లయితే ఆ భూతము తమలోకి కూడా ప్రవేశిస్తుంది. భూతాలు పరస్పరం కొట్లాడుకుంటాయి. భూతాలు వచ్చినట్లయితే పూర్తిగా నాస్తికులైనట్లు. దేవతలైతే సర్వగుణ సంపన్నులుగా ఉంటారు. ఆ గుణాలు లేకపోతే నాస్తికులైనట్లే. నాస్తికులు ఏమైనా వారసత్వాన్ని తీసుకుంటారా. లోపాలు కొద్దిగా కూడా ఉండకూడదు, లేకపోతే ఎన్నో శిక్షలను అనుభవించి ప్రజలలోకి వెళ్ళవలసి ఉంటుంది. భూతాలకు దూరంగా ఉండాలి. భూతాన్ని ఎదుర్కొన్నట్లయితే తమలోకి కూడా భూతం వచ్చేస్తుంది. భూతాన్ని ఎప్పుడూ ఎదుర్కోవడం జరగదు. అటువంటివారితో ఎక్కువగా మాట్లాడకూడదు కూడా. తండ్రి అంటారు - ఇదంతా భూతాల ప్రపంచము. ఎప్పటివరకైతే భూతాలు తొలగవో అప్పటివరకూ శిక్షలు కూడా అనుభవించవలసి ఉంటుంది, పదవిని కూడా పొందలేరు. యుద్ధమైతే ఒక్కటే. కొందరు రాజులుగా అవుతారు, కొందరు నిరుపేదలుగా అవుతారు. రాజుల ప్రపంచము ఉండేది, ఇప్పుడిది నిరుపేదల ప్రపంచము. అందరిలోనూ భూతాలు ఉన్నాయి. భూతాలను తొలగించుకునేందుకు పూర్తి పురుషార్థం చేయాలి. బాబా మురళిలో ఎంతగానో అర్థం చేయిస్తారు. రకరకాల స్వభావాలుంటాయి, ఇక అడగకండి.

ప్రదర్శనీ మొదలైనవాటిలో మొట్టమొదట తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. తండ్రి ఎంత ప్రియమైనవారు. వారు మనల్ని ఈ విధంగా దేవతలుగా తయారుచేస్తారు. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయడానికి భగవంతునికి ఎంతో సమయం పట్టదు అన్న గాయనం కూడా ఉంది. దేవతలు సత్యయుగంలో ఉండేవారు అంటే తప్పకుండా వారికన్నా ముందు కలియుగం ఉండేది. ఈ సృష్టి చక్రపు జ్ఞానం కూడా పిల్లలైన మీ బుద్ధిలో ఇప్పుడు ఉంది. అక్కడ ఈ జ్ఞానం ఈ దేవతలలో ఉండదు. ఇప్పుడు మీరు నాలెడ్జ్ ఫుల్ గా అవుతారు, తర్వాత పదవి లభించాక నాలెడ్జ్ యొక్క అవసరం ఉండదు. వీరు అనంతమైన తండ్రి, వీరి ద్వారా 21 తరాలు మీకు స్వర్గ వారసత్వం లభిస్తుంది. మరి ఇటువంటి తండ్రిని ఎంతగా స్మృతి చేయాలి. బాబా ఎప్పుడూ అర్థం చేయిస్తూ ఉంటారు - ఎల్లప్పుడూ శివబాబా మాకు అర్థం చేయిస్తున్నారు అని భావించండి. శివబాబా ఈ రథము ద్వారా మనల్ని చదివిస్తున్నారు. వారు మన తండ్రి, టీచర్, గురువు. ఇది అనంతమైన చదువు. మొదట మేము తుచ్ఛ బుద్ధి కలవారిగా ఉండేవారము అని మీరు భావిస్తారు. ఈ కాలేజీ గురించి ఎవరికీ కొద్దిగా కూడా తెలియదు, అందుకే అర్థం చేయించే సమయంలో కొద్ది-కొద్దిగా అర్థం చేయించండి. ఇక్కడ శ్రీకృష్ణుని విషయమేమీ లేదు. తండ్రి అర్థం చేయించారు - శ్రీకృష్ణునికి చరిత్ర ఏమీ లేదు, శివబాబాకు తప్ప బ్రహ్మా, విష్ణు, శంకరులకు కూడా చరిత్ర ఉండజాలదు. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేసేవారు, విశ్వాన్ని స్వర్గముగా తయారుచేసేవారు అయిన వారొక్కరిదే చరిత్ర. మీరు ఆ తండ్రి శ్రీమతముపై నడుస్తారు. మీరు ఆ తండ్రికి సహాయకులు. ఆ తండ్రి లేకపోతే మీరు ఏమీ చేయలేరు. మీరు ఇప్పుడు పైసకు కొరగాని వారి నుండి ఎంతో విలువైనవారిగా అవుతున్నారు. ఇప్పుడు నంబరువారు పురుషార్థానుసారంగా మీరు అన్నీ తెలుసుకున్నారు. కావున మొట్టమొదటిది తండ్రి పరిచయము. సత్యయుగంలో దేవతలది అనంతమైన రాజ్యాధికారము. వారి రాజ్యములో ఇంకెవ్వరూ ఉండేవారు కారు. ఇప్పుడిది కలియుగము, ఎన్ని లెక్కలేనన్ని ధర్మాలు ఉన్నాయి. ఈ ఒక్క ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము ఎప్పుడు స్థాపన అయ్యింది, ఇది ఎవరి బుద్ధిలోనూ లేదు. పిల్లలైన మీ బుద్ధిలో కూడా నంబరువారు పురుషార్థానుసారముగా ఉంది. మొదట తండ్రి మహిమ గురించి బాగా అర్థం చేయించాలి. తప్పకుండా తండ్రి ద్వారా మనకు పరిచయం లభించిందని మనకు తెలుసు. తండ్రి చెప్తున్నారు - సర్వుల సద్గతిదాతను కూడా నేనే. కల్పకల్పము నేను పిల్లలైన మీకు సలహా ఇస్తాను - స్వయాన్ని ఆత్మగా భావించండి మరియు నన్ను స్మృతి చేయండి. తద్వారా ఆత్మ పతితము నుండి పావనముగా అవుతుంది. ఆత్మాభిమాని భవ. ఇతరులను కూడా ఆత్మగా భావించినట్లయితే మీకు అశుద్ధ దృష్టి ఉండదు. ఆత్మయే శరీరము ద్వారా కర్మలు చేస్తుంది. నేనూ ఆత్మ, వీరూ ఆత్మ - అన్నది పక్కా చేసుకోవాలి. మొట్టమొదట మనం 100 శాతము పావనంగా ఉండేవారము, తర్వాత పతితంగా అయ్యాము అని మీకు తెలుసు. బాబా, రండి అని ఆత్మయే పిలుస్తుంది. ఆత్మ అభిమానము పక్కాగా ఉండాలి, ఇతర సంబంధాలన్నింటినీ మర్చిపోవాలి. ఆత్మ అయిన మనము మధురమైన ఇంటిలో నివసించేవారము. ఇక్కడకు పాత్రను అభినయించడానికి వచ్చాము. ఇది కూడా పిల్లలైన మీరే అర్థం చేసుకుంటారు. ఈ విషయాలు గుర్తున్నవారు మీలో కూడా నంబరువారుగా ఉంటారు. భగవంతుడు చదివిస్తారు, ఎంతటి సంతోషము ఉండాలి. భగవంతుడు మన తండ్రి

కూడా, టీచర్ కూడా, సద్గురువు కూడా. మేము వారిని తప్ప ఇంకెవ్వరినీ స్మృతి చేయము అని మీరు అంటారు. తండ్రి అంటారు, దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాలను వదిలి నన్నొక్కరినే స్మృతి చేయండి. మీరందరూ సోదరులు. కొందరు అంగీకరిస్తారు. కొందరు అంగీకరించకపోతే వారు నాస్తికులని భావించండి. మనం శివబాబా పిల్లలము కావున పావనంగా ఉండాలి. బాబా, మీరు వచ్చి మమ్మల్ని పావన విశ్వానికి యజమానులుగా చేయండి అనే తండ్రిని పిలుస్తారు. సత్యయుగంలోనైతే పావనులుగా తయారయ్యే విషయమే ఉండదు. మొట్టమొదట, వీరు శివబాబా అని, వీరి ద్వారా కొత్త ప్రపంచ స్థాపన జరుగుతుంది అని అర్థం చేసుకోండి. ఒకవేళ వినాశనం ఎప్పుడు జరుగుతుంది అని అడిగితే, ముందు అల్ఫ ను (భగవంతుడిని) అర్థం చేసుకోండి అని చెప్పండి. అల్ఫ ను అర్థం చేసుకోకపోతే ఆ తర్వాతి విషయము బుద్ధిలోకి ఎలా వస్తుంది. సత్యమైన తండ్రి పిల్లలమైన మనము సత్యము చెప్తాము. మనమేమీ మనుష్యుల పిల్లలము కాము. మనము శివబాబా పిల్లలము. భగవానువాచ, ఎవరైతే సోదరులందరికీ తండ్రినో, వారినే భగవంతుడు అని అంటారు. మనుష్యులు తమను తాము భగవంతునిగా పిలుచుకోలేరు. భగవంతుడు నిరాకారుడు. వారు తండ్రి, టీచర్, సద్గురువు. మనుష్యులెవ్వరూ తండ్రి, టీచర్, సద్గురువు కాలేరు. మనుష్యులెవ్వరూ ఎవరి సద్గతిని చేయలేరు. వారు భగవంతుడు కాలేరు.

బాబా పతిత-పావనుడు. పతితులుగా చేసేది రావణుడు. మిగిలిన వీరంతా భక్తి మార్గపు గురువులు. ఎవరైతే ఇక్కడకు వస్తారో వారు ఆస్తికులుగానైతే అవుతారు అని కూడా మీరే అర్థం చేసుకుంటారు. అనంతమైన తండ్రి వద్దకు వచ్చి - వీరు మా తండ్రి, టీచర్, గురువు అని నిశ్చయము ఏర్పరచుకుంటారు. ఎప్పుడైతే పూర్తి దైవీ గుణాలు వచ్చేస్తాయో, అప్పుడు యుద్ధం కూడా ప్రారంభమవుతుంది. ఇప్పుడిక కర్మాతీత అవస్థకు చేరుకుంటున్నాము అని సమయమనుసారంగా మీరు స్వయం అర్థం చేసుకుంటారు. ప్రస్తుతం కర్మాతీత అవస్థ ఎక్కడ ఉంది? ఇప్పుడు ఇంకా చాలా పని ఉంది. ఎంతోమందికి సందేశాన్ని ఇవ్వాలి. తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవడానికైతే అందరికీ హక్కు ఉంది. ఇప్పుడిక యుద్ధము తీవ్రంగా జరుగుతుంది. అప్పుడిక ఈ హాస్పిటళ్ళు, డాక్టర్లు మొదలైనవారెవ్వరూ ఉండరు. తండ్రి పిల్లలకు సమ్ముఖంగా అర్థం చేయిస్తున్నారు - ఆత్మలైన మీరు 84 జన్మలు శరీరాన్ని ధరించి మీ పాత్రను అభినయిస్తారు. కొందరికి 70-80 జన్మలు కూడా ఉంటాయి. ఇప్పుడైతే అందరూ వెళ్ళవలసిందే, వినాశనము జరగవలసిందే. అపవిత్ర ఆత్మ వెళ్ళలేదు. పావనంగా అయ్యేందుకు తండ్రిని తప్పకుండా స్మృతి చేయాలి, ఇందులో శ్రమ ఉంది. 21 జన్మల కొరకు స్వర్గవాసులుగా అవ్వాలి. ఇదేమైనా తక్కువ విషయమా. మనుష్యులైతే ఫలానావారు స్వర్గవాసులయ్యారు అని అనేస్తారు. అరే, స్వర్గం ఎక్కడ ఉంది? ఏమీ అర్థం చేసుకోరు. భగవంతుడు మమ్మల్ని చదివిస్తారు, విశ్వాధిపతులుగా తయారుచేస్తారు అని పిల్లలైన మీకు ఎంతో సంతోషముండాలి. సంతోషమనేది ఒకటేమో స్థిరమైనది ఉంటుంది, ఇంకొకటి అల్పకాలికమైనది ఉంటుంది. చదువుతూ, చదివిస్తూ ఉండకపోతే సంతోషమేముంటుంది? అసురీ గుణాలను పారద్రోలాలి. తండ్రి ఎంతగా అర్థం చేయిస్తారు. కర్మభోగం ఎంతగా ఉంది. ఎప్పటివరకైతే కర్మభోగముంటుందో అప్పటివరకూ ఇంకా కర్మాతీత అవస్థ ఏర్పడలేదని అర్థం. ఇప్పుడు కష్టపడాలి. మాయ తుఫానులు ఏవీ రాకూడదు. తండ్రి మమ్మల్ని అనేక సార్లు మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేసారని పిల్లలకు ఈ నిశ్చయముంది. ఈ విషయం బుద్ధిలోకి వచ్చినా అది అహో సౌభాగ్యమే. ఇది అనంతమైన పెద్ద స్కూల్. అది హద్దులోని చిన్న స్కూల్. వీరికి ఎలా అర్థం చేయించాలి, కొందరి నుండైతే ఇప్పటివరకూ ఇంకా భూతాలు తొలగలేదు అని తండ్రికైతే ఎంతో దయ కలుగుతుంది. హృదయంపైకి ఎక్కేందుకు బదులుగా పడిపోతారు. అనేకుల కళ్యాణము చేయడానికి ఎందరో కుమార్తెలైతే తయారవుతున్నారు. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ పని ఈశ్వరీయ నియమాలకు విరుద్ధంగా చేయకూడదు. ఎవరిలోనైనా ఒకవేళ భూతము ప్రవేశించినట్లయితే లేక దృష్టి చెడుగా ఉన్నట్లయితే వారి ముందు నుండి తప్పుకోవాలి, వారితో ఎక్కువ మాట్లాడకూడదు.

2. స్థిరమైన సంతోషంలో ఉండేందుకు చదువు పట్ల పూర్తి అటెన్షన్ పెట్టాలి. అసురీ గుణాలను తొలగించి దైవీ గుణాలను ధారణ చేసి ఆస్తికులుగా అవ్వాలి.

వరదానము:- నిశ్చయము మరియు నషా ఆధారముతో ప్రతి పరిస్థితిపై విజయాన్ని ప్రాప్తి చేసుకునే సిద్ధి స్వరూప భవ

యోగము ద్వారా ఇప్పుడు ఎటువంటి సిద్ధిని ప్రాప్తి చేసుకోండి అంటే ఇక అప్రాప్తి కూడా ప్రాప్తి యొక్క అనుభవాన్ని కలిగించాలి. నిశ్చయము మరియు నషా ప్రతి పరిస్థితిలో విజయీగా చేస్తాయి. మున్ముందు ఎటువంటి పరీక్షలు వస్తాయంటే, ఎండు రొట్టెను కూడా తినవలసి వస్తుంది. కానీ నిశ్చయము, నషా మరియు యోగ సిద్ధి యొక్క శక్తి ఎండు రొట్టెను కూడా మెత్తగా చేస్తుంది. వ్యాకులపరచదు. మీరు సిద్ధి స్వరూపపు గౌరవములో ఉన్నట్లయితే ఎవ్వరూ వ్యాకులపరచలేరు. ఏవైనా సాధనాలు ఉంటే, వాటిని ప్రశాంతముగా ఉపయోగించుకోండి కానీ అవి సమయానికి మోసం చేయకూడదు - ఇది చెక్ చేసుకోండి.

స్లోగన్:- నిమిత్తముగా అయ్యి యథార్థ పాత్రను అభినయించినట్లయితే సర్వుల సహయోగపు సహాయము లభిస్తూ ఉంటుంది.

అవ్యక్త సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

ఏ కార్యములోనైనా నవీనతను ఆవిష్కరించేందుకు ఏకాగ్రత యొక్క అవసరము ఉంటుంది. అది లౌకిక ప్రపంచపు ఆవిష్కరణ అయినా లేక ఆధ్యాత్మిక ఆవిష్కరణ అయినా ఏకాగ్రత అవసరము. ఏకాగ్రత అనగా ఒకే సంకల్పములో స్థితులైపోవటము. ఒకే లగనములో మగ్నమైపోవటము. తమ శాంత స్వరూప స్థితిలో స్థితులైపోవటము. దీని వలన బుద్ధి భ్రమించటము సహజముగానే ఆగిపోతుంది, దేహాన్ని మరియు దేహ ప్రపంచాన్ని సహజంగానే మర్చిపోతారు మరియు డబుల్ లైట్ ఫరిశ్తా స్థితి అనుభవమవ్వటం మొదలవుతుంది.